విశాలాంధ్ర

ముమ్మరంగా చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలో రేపు టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన సందర్భంగా పట్టణంలోని ఒంగోలు హైవేలోని సభా ప్రాంగణంలో ముమ్మరంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా టీడీపీ నేతలు దామచర్ల జనార్దన్, బి.యన్. విజయ్ కుమార్, ఎం.ఎం. కొండయ్య గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి, జిల్లా టీడీపీ నేతలు సభా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. బాలయ్యపల్లి పోలీసులు అడ్వకేట్ వెంకటేశ్వర్లుని అకారణంగా గాయపరిచి తప్పుడు కేసు బనాయించిన పోలీసులను సస్పెండ్ చేయాలని, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఐడీ డిపార్ట్మెంట్ న్యాయవాదులకు పంపించిన పీసీ 160 నోటీసులను రద్దు చేయాలని, తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టం అమలు చేయాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య, జనరల్ సెక్రటరీ యరజాల బాలనారాయణ న్యాయవాదులు యం ప్రేమ లీలావతి, జి సుబ్బారావు, అబ్దుల్ ఫయాజ్, షేక్ మీరావలి, ప్రఫుల్ల కుమార్, విద్యా యాదవ్ , రామసుబ్బారెడ్డి, శ్రీను, శ్రీకాంత్, విజయచంద్ న్యాయవాదులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు జగనన్న ధ్యేయం

కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-పామూరు : అర్హత ప్రామాణికంగా గుర్తించి పార్టీలకతీతంగా ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించడమే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని కనిగిరి శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని మార్కొండపురం పంచాయతీలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తూ ముఖ్యమంత్రిగా జనరంజక పాలన సాగిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ప్రజలందరూ అండగా నిలిచి ఆదరించాలని కోరుతూ ఇంటింటా లబ్ధి పొందిన బుక్లెట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, వివేక విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడ రాంబాబు, గట్ల విజయభాస్కర్ రెడ్డి చర్చులు పాల్గొన్నారు.

జిల్లాపై చంద్రబాబు దృష్టి

- మూడు రోజుల పర్యటన
- నేడు గిద్దలూరు రాక
- భారీ ఏర్పాట్లు చేస్తున్న పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర బ్యూరో - ఒంగోలు : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు జిల్లాపై దృష్టి సారించారు. మూడు నియోజకవర్గాల్లో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. బుధవారం సాయంత్రానికి గిద్దలూరు చేరుకొని రాత్రికి మార్కాపురంలో బస చేస్తారు. మార్కాపురం, యర్రగొండపాలెం రెండు నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటనను మూడు రోజుల పాటు విజయంతం చేసేందుకు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 20వ తేదీన చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు కూడా మార్కాపురంలో జరగను న్నాయి. ఇందుకు సంబంధించి ప్రత్యేకమైన ఏర్పాట్లను కూడా ప్రారంభించారు. మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ ముఖ్యనేతలైన దామచర్ల జనార్దన్, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజ నేయస్వామి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, నూకసాని బాలాజీతో పాటు ఎరిక్షన్‌బాబు, ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి ఇతర నేతలందరూ యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం మూడు నియోజకవర్గాల్లో పర్యటించారు. చంద్రబాబు తిరిగే రోడ్‌షో నుంచి బహిరంగ ఏర్పాట్ల వరకు పరిశీలించారు. మూడు రోజుల పాటు చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఎక్కడికక్కడ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం, ప్రజలను సమీకరించడంలో పార్టీ నేతలు నిమగ్నమయ్యారు. ఇటీవల జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో అధికార పార్టీ వైసీపీకి భారీ షాక్ తగిలింది. మూడు ఎంఎల్‌సి స్థానాలను కైవసం చేసుకున్న టీడీపీ రెట్టింపు ఉత్సాహంతో ఆ పార్టీ కేడర్ ఉంది. చంద్రబాబునాయుడు కూడా రాష్ట్రానికి ఇదేమికర్మ అనే పేరుతో ప్రస్తుతం పర్యటిస్తున్న కార్యక్రమం ఎక్కడ చూసినా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది. దీంతో జిల్లాలో కూడా చంద్రబాబునాయుడు మూడు రోజుల పర్యటనను విజయవంతం చేసేందుకు నాయకులు రెట్టింపు ఉత్సాహంతో ఏర్పాట్లు చేంచ్తున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా 12 నియోజకవర్గ నాయకులందరూ సమన్వయంతో చేస్తున్న పనులు కూడా బాబు పర్యటన విజయవంతానికి దిక్సూచిగా మారింది. పశ్చిమ ప్రాంతంలో టీడీపీ శ్రేణులు, కార్యకర్తలకు మనోధైర్యం కల్పిస్తూ నాయకులందరూ కలిసిమెలిసి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నేటి నుంచి మూడు రోజుల పాటు చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లాలోనే పర్యటన చేయనున్నారు. మేరకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జిలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. చంద్రబాబునాయుడు పర్యటనను ఆ పార్టీ నాయకులు ప్రతిష్టాత్మ కంగా తీసుకున్నారు. ఇటీవల జిల్లాల్లో విభజన సందర్భంగా మార్కాపురం జిల్లా కేంద్రంగా చేయాలని ఆ ప్రాంత ప్రజల నుంచి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి వచ్చింది. అయినా ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తానని గతంలో చంద్రబాబునాయుడు ప్రకటించారు. మరోపక్క వెలుగొండ ప్రాజెక్టు పనులు నత్తనడకన నడుస్తున్నాయి. దీనికి తోడు గత ఎన్నికల్లో మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు మూడు నియోజకవర్గాల్లో వైసీపీ భారీ అధిక్యతతో విజయం సాధించింది. మరోసారి ఆ మూడు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ పట్టు సాధించాలనే దృఢ సంకల్పంతో ఆ నియోజకవర్గంలో నేతలు ఉన్నారు. దీంతో చంద్రబాబునాయుడు

టీడీపీ పాలనలో మైనార్టీలకు న్యాయం

కనిగిరి మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు పాలనలో ముస్లిం మైనార్టీలకు న్యాయం జరిగిందని కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక పెద్ద మసీదు వద్ద టీడీపీ ఆధ్వర్యంలో ఉపవాస ముస్లిం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అడుచుమల్లి ప్రభాకర్ చౌదరి, పందిటి హరీష్, మన్నం మన్న, డోలా శేషాద్రి, షేక్ గౌస్ బాషా, షేక్ కాజా రహమతుల్లా, యారవ ప్రసాదరెడ్డి, ఇర్రి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, గుంటుపల్లి శ్రీను పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ఉపయోగపడాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడేలా పనులు చేయించాలని సిఎల్ఆర్‌సి కోర్సు డైరెక్టర్ హరికృష్ణ అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని మంగళవారం రోజ్ గార్ దివస్ పథకంపై కూలీలకు అవగాహన కల్పించారు. ఒక్కొక్క కూలికి 272 రూపాయలు రావాలంటే ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు.

ఘనంగా జనసేన రియాజ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఒంగోలు : జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక డి6 ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రియాజ్ జన్మదిన వేడుకలు పలు రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు, రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన జనసేన పార్టీ అగ్ర నాయకుల నడుమ ఘనంగా జరిగింది. రియాజ్ భారీ కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు బారులు తీరి రియాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు చీకటి వంశీ దీప్, ముత్యాల కళ్యాణ్, టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు తదితరులు రియాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

డిగ్రీ ఫలితాల్లో గౌతమి విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-దర్శి : దర్శి గౌతమి విద్యాసంస్థల్లో డిగ్రీ ద్వితీయ సంవత్సరం మూడో సెమిస్టర్‌లో పరీక్షా ఫలితాల్లో గౌతమి డిగ్రీ కళాశాల విద్యార్థులు విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. ఐదు గ్రూపుల్లో టౌన్ ఫస్ట్‌గా నిలిచారు. థర్డ్ బిఎస్సి (అగ్రి) విభాగంలో 413/450, పిక్కిలి సాయమ్మ, థర్డ్ బిఎస్సి (ఎంపీసీ) భాగంలో 341/400 మార్కులు సాధించిన విద్యార్థిని యుదం కిరణ్, థర్డ్ బిఎస్సి ఎంపీసీ భాగం నుండి 385/400 లను పోటు నాగజ్యోతి, థర్డ్ బిఎస్సి ఎం ఎస్ సి ఎస్ విభాగంలో 375/400 మార్కులను గుంటగల అనిత, థర్డ్ బీకాం విభాగంలో 311/400 మార్కులను చనిపోయిన వెంకట రవి సాధించారు ప్రజలు కనబరిచిన విద్యార్థులు విద్యార్థులను కరస్పాండెంట్ కనుమర్ల గుండారెడ్డి, ఈశ్వర్ రవి ఉపాధ్యాయ ఉపాధ్యాయులు అభినందించారు.

బీజేపీని సాగనంపుదాం - దేశాన్ని కాపాడుకుందాం

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి

విశాలాంధ్ర-పామూరు : దేశవ్యాప్తంగా ఈ నెల 14 నుండి 30 వరకు బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు ఎండగడుతూ సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార బేరి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందులో భాగంగా కనిగిరి నియోజకవర్గంలో గత నాలుగు రోజుల నుంచి కనిగిరి, పిసిపల్లి మండలాలలో ప్రచార బేరి కార్యక్రమాన్ని జయప్రదం చేసుకొని ఈరోజు పామూరు మండలంలోకి ప్రవేశించడం జరిగింది. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రతి వ్యక్తి గొంతు ఎత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం వచ్చిందని లేకుంటే మనందరి భవిష్యత్తు చీకటమైమవుతుంది అని అన్నారు మోడీ అమిత్ షా నాయకత్వంలో బిజెపి ఆర్ఎస్ఎస్ కూటమి అన్నదమ్ముళ్ల కలిసిమెలిసి ఉండాల్సిన ప్రజల మధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తున్నదని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ఇస్తామన్నా ప్రత్యేక హోదా కానీ వెనుకబడ్డ జిల్లాల ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ కానీ పోలవరం నిధులు రైల్వే జోన్ రాజధాని నిర్మాణం ఇవేమీ ఇవ్వకుండా వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటిపరం చేయాలని చూస్తున్నదని అన్నారు అయితే వీటన్నిటి గురించి మాట్లాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహిస్తుందని కేసుల భయంతోనే ఈ విధంగా ఉంటుందని కాబట్టి రాబోవు ఎన్నికలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపాలని పిలుపునిచ్చారు. కనిగిరి మండల కార్యదర్శి జిపి రామారావు పామూరు మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి, మహిళా సమాఖ్య నాయకురాలు రాజ్యం పాల్గొన్నారు.

తండ్రికి పునర్జన్మ ప్రసాదించిన కూతురు

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి ఎస్ వెంకటరెడ్డి కాలేయ వ్యాధిగ్రస్తుడు. గత కొద్దిరోజులుగా డాక్టర్ల పర్యవేక్షణలో మందులతో కాలం వెల్లదీశారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ రవీంద్ర వెంకటరెడ్డిని ఆరోగ్య పరిస్థితి పరిశీలించి కాలేయ మార్పిడి తప్పనిసరి అని సూచించారు. కాలం గడుపుతున్న వెంకటరెడ్డి కుటుంబ సభ్యులతో చర్చించారు. కుటుంబ సభ్యులలో పెద్దకూతురు అంకిరెడ్డి హర్షితరెడ్డి భర్త ప్రకాశ్ రెడ్డి ఒప్పించి కాలేయ మార్పిడి ఆపరేషన్కు కాలేయం ఇచ్చేందుకు సంసిద్ధులు అయ్యారు. డాక్టర్ రవీంద్ర డాక్టర్ల బృందం పర్యవేక్షణలో విజయవంతంగా ఆపరేషన్ చేశారు. వెంకటరెడ్డి పూర్తిగా కోలుకున్నారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 19వ తేదీన వరల్డ్ లివర్ కాలేయ వరల్డ్ దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా అక్కున చేర్చుకొని వారికి దానం చేసి వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. నాకు నా కన్న కూతురే పునర్జన్మ ఇచ్చిందని ఆమెను కుటుంబ సభ్యులను జీవితాంతం మరువలేని అనుభూతి కలిగించారని అన్నారు. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు జగనన్నే మా నమ్మకం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కే అగ్రహారంగ్రామ సచివాలయ పరిధిలోని గృహ సారధులకు, సచివాలయ కన్వీనర్‌లకు జగనన్న మా నమ్మకం జగన్నే మా భవిష్యత్ కార్యక్రమం పై మండల ఎంపీపీ కొండబత్తిన మాధవరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఎంపీపీ మాధవరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిఅమలు చేస్తున్న పథకాల గురించి ప్రతి ఇంటికి వివరించి ఏ ఒక్క అర్హునికి కూడా అన్యాయం జరగకుండా చూసుకోవాలన్నారు. మూడేళ్ళ వైసీపీ పరిపాలనా కాలంలో ప్రభుత్వం నుండి వారు పొందిన లబ్ధిని క్షుణ్ణంగా వివరించాలని, గృహ సారథిని సందర్శించిన ప్రతి ఇళ్లలో సంక్షేమ పథకాలను చర్చించాలని జగన్‌నే మా భవిష్యత్ పుస్తకంలో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.అనంతరం గృహసారాదులకు జగన్ననే మా భవిష్యత్ కార్యక్రమం కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వర రెడ్డిసచివాలయం జెసిఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డిసర్పంచి షేక్ చిన్న మస్తాన్ కోఆప్షన్ సభ్యుడు షేక్ రసూల్ సచివాలయ కన్వీనర్ రామకృష్ణ డీలర్ మహేష్, కొత్తపాలెం సర్పంచి మార్తాల వెంకటేశ్వరరెడ్డి పిల్లి మాల్యాద్రి పాల్గొన్నారు.

బీజేపీని సాగనంపి దేశాన్ని కాపాడుదాం

సీపీఐ, సీపీఎం ప్రచార భేరి

విశాలాంధ్ర-కంభం : ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపి దేశాన్ని కాపాడాలని సిపిఎం సిపిఐ నాయకులు కోరారు. మంగళవారం కంభంలో నిర్వహించిన ప్రచార భేరి కార్యక్రమంలో వారు నాయకులు మాట్లాడుతూ 75 సంవత్సరాల క్రితం మనం రూపొందించు కున్న రాజ్యాంగం సైతం నేడు ప్రభుత్వానికి కంటగింపుగా ఉందన్నారు. ఈనెల 23 తారీకున బహిరంగ సమావేశంలో ప్రకాశం జిల్లా సిపిఐ కార్యదర్శి ఏంఎల్‌ల్ నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. ఈనెల 23 తారీకున బహిరంగ సమావేశం ఉంది. ఈ ప్రచార బేరి కార్యక్రమంలో సిపిఎం జిల్లా పార్టీ నాయకులు తోట తిరుపతి రావు, గిద్దలూరు ఏరియా కార్యదర్శి తొలుచూరు. ఆవులయ్య, తత్తూరి దానం, షంషీర్ బేగ్, వెంకట్, సిపిఐ గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి కసన్న బోయిన. రమణ, ఆయ కార్యదర్శి పేరు మార్పు. జోసెఫ్, బెస్తవారిపేట మండల కన్వీనర్ బొల్లా బాలిరెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి. ధాకాలా పుల్లయ్య, రైతు సంఘము అధ్యక్షుడు జక్కా.అంకయ్య,గిద్దలూరు నియోజకవర్గ ఏఐటీయూసి ఈ నాయకులు రాతం అంకయ్య పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో శ్రీహర్షిణీ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-ఒంగోలు : డిగ్రీ ద్వితీయ సంవత్సరం మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీ హర్షిణీ డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బిఎస్సీ ఎంఎస్‌సిఎస్ విభాగంలో ఎస్‌కె ఆథీన్ 400/400 మార్కులతో యూనివర్సిటీ మొదటి స్థానాన్ని, రావిపాటి తనూజ 397మార్కులతో ద్వితీయ స్థానాన్ని,పులి ప్రతిమ 396 మార్కులతో తృతీయ సాధించారు. బిఎస్సీ ఎంపిసిఎస్ విభాగంలో బి భార్గవ సాయి 393/400 మార్కులతో మొదటి స్థానాన్ని, బి ఉమామహేశ్వరి 392 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, ప్రజాపాటి ప్రవీణ 385 మార్కులతో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బిసిఎ విభాగంలో ఎస్‌కె మహమద్ సమీర్ 439/450 మార్కులతో మొదటి స్థానాన్ని, యు సాయి ప్రియ 435 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, యనమా దివ్య 433 మార్కులతో తృతీయస్థానాన్ని కైవసం చేసుకున్నారు. బికాం కంప్యూటర్స్ విభాగంలో కలువ శైలజ 321/350 మార్కులతో మొదటిస్థానాన్ని, ఎం జాహ్నవి 318 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, నీలం ప్రభాస్ 316/350 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కొమరోలు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. మంగళవారం కొమరోలు మండలంలోని ఉదయం కొమరోలు టౌన్, సాయం త్రం పురుషోత్తమునిపల్లి, సర్వేరెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించిన 94వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. వైసిపీ ముఖ్య నేతలు, జడ్పీటీసీలు, వైస్‌ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి ఆదేశాల మేరకే అంబేద్కర్ ఫ్లెక్సీలను చించిన పుంగనూరు ఎస్ఐ

- జగన్ పాలనలో అంబేద్కర్‌కు ఘోర అవమానం
- ఒంగోలులో నిరసన - నిప్పులు చెరిగిన దళిత నేత నీలం

విశాలాంధ్ర - ఒంగోలు : షాడో ముఖ్యమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు, పుంగనూరులో పోలీసులే అంబేద్కర్ ఫ్లెక్సీలు చించి, దళితుల మీద తప్పుడు కేసులు పెట్టారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఒంగోలులో చిత్తూరు జిల్లా పుంగనూరులో అంబేద్కర్ ఫ్లెక్సీల చించివేతకు నిరసనగా దళితులు ఆందోళన చేశారు. నీలం నాగేంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ ఫ్లెక్సీల చించివేత, తొలగింపు ఘటనలపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా 132వ అంబేద్కర్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తున్న రోజున, పుంగనూరులో అంబేద్కర్‌కు అవమానం జరిగిందన్నారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయం నుండి కలెక్టరేట్ మీదుగా హెచ్ సి ఎం కళాశాల వరకు నిరసన ర్యాలీ జరిగింది. అనంతరం హెచ్‌ఎం కళాశాల ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి వెంగళరావు, మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, అంబేద్కర్ యూత్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, యానాది సేవా సంఘం అధ్యక్షుడు మేకల ఆదినారాయణ తదితరులు మాట్లాడారు. జిల్లా నలుమూలల నుంచి దళితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

టీడీపీ నేతల పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్రానికి ఇదేమికర్మ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 19,20,21 తేదీలలో పశ్చిమ ప్రకాశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటనను జయప్రదం చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పట్టణంలోని సాయిబాలాజీ స్కూల్ ఎదురుగా ఏర్పాటు చేయనున్న సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలజీ, ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరి సాంబశివరావు, డోలా వీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డిలతో కలిసి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా నుంచి 19వ తేది మధ్యాహ్నంకు గిద్దలూరు రానున్నారని, అక్కడ కార్యకర్తలతో సమావేశం అనంతరం రోడ్‌షో, బహిరంగసభ అనంతరం రాత్రికి మార్కాపురం చేరుకొని బస చేస్తారని అన్నారు. 20వ తేది చంద్రబాబు జన్మదినం సందర్భంగా విద్యార్థులతో కేక్ కటింగ్ చేయించిన అనంతరం మహిళలతో ప్రత్యేకంగా సమావేశం ఉంటుందని అన్నారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశం అనంతరం మధ్యాహ్నం నుండి సాయిబాలాజీ స్కూల్ నుండి ర్యాలీగా రోడ్‌షో ద్వారా ఎస్వీకేపీ కళాశాలకు చేరుకోవడం జరుగుతుందని సాయంత్రం 6 గంటలకు జరిగే భారీ బహిరంగసభలో పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. 20వ తేది రాత్రికి స్థానిక సౌజన్య ఫంక్షన్ హాలులో బస ఉంటుందని 21వ తేది ఉదయం పార్టీ నాయకులతో, రైతులతో ప్రత్యేకంగా సమావేశం ఉంటుందని అన్నారు. అనంతరం మధ్యాహ్నం నుంచి యర్రగొండపాలెం నియోజకవర్గానికి బయలుదేరుతారని అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలు మార్కాపురం పట్టణంలో జరుపుకోవడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావించాల్సి వస్తుందని కందుల నారాయణరెడ్డి అన్నారు.

టీడీపీ నాయకురాలు చిన్నమ్మ మృతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని హనుమంతునిపాడు గ్రామంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య మాతృమూర్తి మురహరి చిన్నమ్మ మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, గంటా శ్రీనివాసులురెడ్డి (రైల్వే కాంట్రాక్టర్,బెంగళూరు), చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య,గంగిరెడ్డి రమేష్ రెడ్డి,గాయం కృష్ణారెడ్డి, శ్యామల వెంకటేశ్వర్లు, తాతిరెడ్డి పిచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు కలసి మురహరి చిన్నమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే మైనార్టీలకు న్యాయం

కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు పాలనలో ముస్లిం మైనార్టీలకు న్యాయం జరిగిందని కనిగిరి మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక పెద్ద మసీదు వద్ద టీడీపీ ఆధ్వర్యంలో ఉపవాస ముస్లిం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే కాలంలో రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని అల్లాను ప్రార్థించినట్లు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అడుచుమల్లి ప్రభాకర్ చౌదరి, పందిటి హరీష్, మన్నం మన్న, డోలా శేషాద్రి, షేక్ గౌస్ బాషా, షేక్ కాజా రహమతుల్లా, యారవ ప్రసాదరెడ్డి, ఇర్రి కోటిరెడ్డి, దేవరపు మాల్యాద్రి, గుంటుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగనన్న నువ్వే మా నమ్మకం

పట్టణ ఉప సర్పంచ్ వైవీ సాయికిరణ్

విశాలాంధ్ర-పామూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలందరికీ మంచి జరుగుతున్నదని వైసిపి మండల యువజన అధ్యక్షులు పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ అన్నారు. మంగళవారం సాయంత్రం దేవాలయం వీధి తూర్పు వీధి ప్రాంతాలలో జగనన్న నీవే మా నమ్మకం, జగనన్న మా భవిష్యత్ కార్యక్రమాన్ని యాదాల వెంకట సాయికిరణ్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ మంచి కంటి మధుసూదన్ రావు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చల్ల సుబ్బారావు, వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసరావు, ఓగూరి ఏడుకొండలు, వాయినేని రాఘువ, గుత్తి మాధవ, గజ్జి శేషు, గృహసారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన స్వచ్ఛంద సంస్థ హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కె.ఉప్పలపాడు గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. అనంతరం మజ్జిగ ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీర్చారు. ఎండలు ఎక్కువగా ఉన్న ఈ సమయంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం వలన గ్రామస్తులు ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ప్రత్యేకంగా వైస్సార్సీపీ జాయింట్ సెక్రటరీ డాకా పిచ్చిరెడ్డి వీరి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షుడు రాఘవ శర్మ, ప్రెసిడెంట్ డి.సుధాకర్, మధు, రవి, వసంత రావు, బాలక్రిష్ణ, వెంకారెడ్డి, నాగేంద్ర బాబు, వంశీ, దాసు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో పీఎన్‌సీఏ విద్యార్థులు విజయం

విశాలాంధ్ర-సింగరాయకొండ : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మంగళవారం ప్రకటించిన డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలలో పిఎన్‌సిఏ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి ఒక ప్రకటనలో తెలిపారు. తాటి తోటి ప్రసన్న 96 శాతం. రామలింగం రాధిక 93 శాతం. పి శివ నందిని 86 శాతం సాధించారు. బుధవారం కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డి నాగేశ్వరరావు లెక్చరర్స్ పల్లవి ప్రసాద్‌రావు వెంకట్రావు శివ శ్రీకాంత్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని రావలకోల్లు గ్రామపంచాయతీ నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనిని మండల అదనపు ప్రోగ్రామ్ అధికారి అయిన ఎస్ మాచర్ల తనిఖీ చేశారు. ప్రతి మాస్టరును పిలిచి వచ్చిన వారికి హాజరు వేసి పనికి రాని వారికి ఆబ్సెంట్ వేయడం జరిగింది. అంతే కాకుండా కూలీలతో ప్రతిరోజు కూడా 6 గంటలకి పని ప్రారంభించి 11 గంటల వరకు పనిచేయవలసిందిగా తెలియజేసినారు. అంతే కాకుండా ప్రతి రోజూ ఒక మనిషికి 272 రూపాయలు వచ్చే విధంగా టెక్నికల్ అసిస్టెంట్ ద్వారా మార్కింగ్ తీసుకొని తదనుగుణంగా ఫీల్డ్ అసిస్టెంట్ పని చేయించాలని తెలియజెప్పడం అయినది. పనిచేసిన కూలీల సమక్షంలో ఆ వారం మొత్తానికి ఎంత కూలీ పడినది అని టెక్నికల్ అసిస్టెంట్ ద్వారా సవివరముగా కూలీలకు తెలుపవలేనని తెలియజేసినారు.

వ్యవసాయ భూముల అసైన్మెంట్ ప్రతిపాదనలను పంపండి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : వ్యవసాయ భూముల అసైన్మెంట్ ప్రతిపాదనలను ఈ నెల 20వ తేదీలోగా కలెక్టరేట్కు పంపించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, డి.ఆర్.ఓ ఆర్ శ్రీలతతో కలిసి రెవెన్యూ అంశాలపై మంగళవారం ఉదయం ఆయన కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా అసైన్మెంట్ కమిటీ సమావేశం ఈ. నెలలోనే పెట్టాలని యోచిస్తున్నందున భూముల అసైన్మెంట్ ప్రతిపాదనలను స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి కూడా తీసుకువెళ్లాలని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా శ్మశాన భూముల కేటాయింపు వివరాలను కూడా జిల్లా కేంద్రానికి పంపాలని ఆదేశించారు. మ్యుటేషన్ కరెక్షన్లు, ట్రాన్సాక్షన్ సర్వీసులు సకాలంలో అందించాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. భూ రికార్డుల స్వచ్ఛీకరణలో భాగంగా గ్రామాల వారీగా సర్వే నెంబర్లతో ప్రత్యేక రిజిష్టర్లు నిర్వహించాలని ఆయన చెప్పారు. సివిల్ వివాదాలు సాధ్యమైనంత వరకు స్థానికంగా బాధితులే సామరస్యంగా పరిష్కరించుకునేలా చూడాలని ఆయన అన్నారు. భూముల స్వభావ మార్పిడి (ల్యాండ్ కన్వెర్షన్) దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్పందన, జగనన్నకు చెబుదాం, డయల్ యువర్ కలెక్టర్ వినతి పత్రాలను, మీ- సేవ, సచివాలయాలలో సమర్పించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆయన పునరుదాటించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. మధ్యాహ్నం అభివృద్ధి కార్యక్రమాలపైనా మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేసవి దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రధాన కూడళ్లలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వీటి నిర్వహణకు సంబంధించిన ఫోటోలను ప్రతిరోజూ డి.ఆర్.ఓ.కు పంపించాలన్నారు. ఉపాధిహామీ పనులు ప్రతిరోజూ ఉదయం 6 గంట లకే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎం.పి.డి.ఓ.లను కలెక్టర్ ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యం వహిస్తే సదరు సిబ్బందిని ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగిస్తానని కలెక్టర్ హెచ్చరించారు. ఎం.పి.డి.ఓ.లు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన స్పష్టం చేశారు. కూలీల హాజరును ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ చెప్పారు. ఫీల్డ్ అసిస్టెంట్, సీనియర్ మేట్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు.

ఉదయం మంచు మధ్యాహ్నం ఎండ

ఉదయం 8 గంటల సమయంలో మంచులో లైట్లు వేసుకొని వస్తున్న లారీ

11 గంటలకే ఎండకు నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు

విశాలాంధ్ర-ముండ్లమూరు :

గత రెండు రోజుల నుండి వాతావరణంలో భిన్నమైన మార్పులు చోటు చేసుకుంటున్నా యని ప్రజలు చర్చించుకుంటున్నారు. మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో తీవ్రమైన మంచు కురుస్తుండడంతో రహదారులన్నీ మంచుతో కప్పేయడంతో వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారు. దర్శి అద్దంకి ప్రధాన రహదారితో పాటు, తాళ్లూరు వినుకొండ వైపు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. దీనికి తోడు కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, స్కూలుకు వెళ్లే విద్యార్థులు, పొలం వెళ్లే వ్యవసాయ రైతులు, పనులకు వెళ్లే కార్మికులు పలు రకాల ఇబ్బందులు పడ్డారు. 12 గంటల నుండి తీవ్రమైన ఎండ ఉండడంతో ప్రజలు తీవ్ర ఉష్ణోగ్రతలకు ఇబ్బందులు పడ్డారు. దీనికి తోడు వడగాల్పు వీస్తుండడంతో ఇండ్లలోంచి బయటకు రాలేకపోయారు. గ్రామంలోని వీధులు, రహదారులు జనసంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. ఎన్నడు లేని విధంగా విచిత్రమైన వాతావరణంతో కాలం ఉందని ప్రజలు చర్చించుకోవడం కనిపించింది.

నువ్వులో తగిన సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి

విశాలాంధ్ర-తాళ్లూరు : నువ్వు పంట సాగులో తగిన సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాదరావు అన్నారు. మండలంలోని తోట వెంగన్నపాలెం గ్రామంలో మంగళవారం క్షేత్ర పర్యటనలో భాగంగా ఆయన నువ్వు పంట పొలాలను పరిశీలించారు. రైతులనుద్దేశించి వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో వేసవి పంటగా నువ్వుల పంటను 464 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నువ్వు పంట కొన్నిచోట్ల పూత దశకు, మరికొన్నిచోట్ల పిందదశకు చేరుకొని ఉన్నాయని ఇలాంటి సమయంలో ఆకు ముడత, కాయతొలుచు పురుగులు వ్యాపించే అవకాశం ఉందని, తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. దీని నివారణకు 5 శాతం వేప కషాయం, 5 మిల్లీలీటర్ల కార్బరిల్ జంగ్ రా, లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని ఆయన సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు భార్గవి, రైతులు పాల్గొన్నారు.

జగనన్న నువ్వే మా నమ్మకం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో మంగళవారం జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ మైనార్టీ వైసిపి యువ నాయకులు సయ్యద్ సైదా ఇంటింటికి తిరిగి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అమలు పరుస్తున్న తీరుతెన్నులను, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతున్న వైనాన్ని వారిని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాటి పరిష్కారానికి ప్రయత్నించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ద్వారా లబ్ధి పొంది అంతా సక్రమంగా ఉన్నట్లయితే 8296082960 నంబర్ కు కాల్ చేసి మద్దతు తెలపాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వలంటరీ ఎస్ కే జిలాని పాల్గొన్నారు.

జగనన్న స్వచ్ఛసంకల్పంపై కళాజాత

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని బెల్లంకొండవారిపాలెం గ్రామంలో మంగళవారం జగనన్న స్వచ్ఛ సంకల్పం పారిశుధ్య నిర్వహణపై జానపద కళాకారులతో కళాజాత కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పి.సుమలత శ్రీకాంత్‌రెడ్డి ఈ కళాజాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. జానపద కళాకారులు వివిధ రకాల జానపద కళారూపాలతో కళాజాత నిర్వహించి జగనన్న స్వచ్ఛసంకల్పం గొప్పతనాన్ని గురించి వివరించడమే కాక ప్రజలు పారిశుధ్యాన్ని కాపాడినట్లయితే ఆరోగ్యం ఏ విధంగా కాపాడగలుగుతుందో వివరిస్తూ వివిధ రకాల కళాజాత నిర్వహించారు. జానపద కళాకారుల వివిధ రకాల విన్యాసాలు ప్రజలను విపరీతంగా ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూడ సరస్వతీ ప్రభాకర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కె.శ్రీనివాస చౌదరి

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కే శ్రీనివాస్ చౌదరి గెలుపొందారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి మంగళవారం జరిగిన ఎన్నికల్లో ఆయన తన సమీప ప్రత్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ పై కేవలం ఐదు ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి శ్రీనివాస్ చౌదరి, సయ్యద్ జావిద్ అన్వర్ భూపని కాశయ్యలు పోటీపడ్డారు. మొత్తం 116 ఓట్లకు గాను 106 ఓట్లు పోలు కాగా అందులో కే శ్రీనివాస్ చౌదరికి 39, సయ్యద్ జావిద్ అన్వర్‌కు 34, కాశయ్యకు 33 ఓట్లు లభించాయి. దీంతో కేవలం 5 ఓట్ల తేడాతో శ్రీనివాస చౌదరి మూడోసారి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. మిగతా పోస్టులన్నీ ఏకగ్రీవమైన విషయం తెలిసిందే. అధ్యక్షులుగా ఎన్నికైన కె. శ్రీనివాస చౌదరిని పలువురు న్యాయవాదులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగాపై డిమ్రి రామచంద్ర, బత్తుల వేణుగోపాల్‌లు వ్యవహరించారు.

పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-దర్శి : దరిశి మండలంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు (క్లాప్ మిత్ర) పెండింగ్‌లో ఉన్న 6 నెలల వేతనాలు చెల్లించాలని మంగళవారం దరిశి ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఎంపీడీఓ కుసుమ కుమారికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల జీతాలు నిలిపి వేయడం హేయమైన చర్య అని అన్నారు. స్వచ్ఛ భారత్ కార్మికులకు నిర్దిష్ట విధానం రూపొందించాలని, నెల నెల వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. పంచాయితీలతో సంబంధం లేకుండా ప్రభుత్వమే వేతనాలు ఇవ్వాలి, 10 వేలు వేతనం పెంచుతూ ఇచ్చిన జీవోను అమలు చేయాలన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జిల్లా అధికారులకు మీ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళతమని అన్నారు. డిమాండ్స్ అమలు కోసం కృషి చేస్తామన్నారు.

డిగ్రీ ఫలితాల్లో శ్రీ సరస్వతి విద్యార్థుల జయకేతనం

విశాలాంధ్ర-ఒంగోలు : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విడుదల చేసిన 3వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతి విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులతో జయకేతనం ఎగురవేశారు. బిఎస్సీ ఎంస్‌సిఎస్ విభాగంలో దుద్ల సాయిదుర్గ 389/400 మార్కులతో ,బొమ్మిరెడ్డి నాగమౌనిక 375,చిలివేరు నిరీషా 375 మార్కులతో వరుసగా ప్రధమ,ద్వితయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. బిసిఎ విభాగంలో బాసినబోయిన మాధవి 399/450 మార్కులు, రోళ్ల లావణ్య 395మార్కులు, షేక్ యాస్మిన్ 391 మార్కులతో ప్రధమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచారు. బికామ్ విభాగంలో పాలకొల్లు ఇంద్రసేనారెడ్డి 273/350 మార్కులు, బొంతా వంశీ270 మార్కులు, నల్లగంగుల శ్రీను 268 మార్కులతో ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. బిఎస్సీ ఎంపిసిఎస్ బిభాగంలో పల్లపు రత్నకుమారి 371/400 మార్కులు, రొండా భాగ్యలక్ష్మీ 367 మార్కులు,యనకపల్లి స్వరూపరాని 364 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. మ్యాథ్స్‌లో 75/75 మార్కులు 20 మందివిద్యార్థులు, స్టాటిస్టిక్స్‌లో 75/75కి 10 మంది విద్యార్థులు సాధించారు.

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

వసంతరావు నాయక్

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పడ మర వీరాయిపాలెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి వసంతరావు నాయక్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు వార్షికోత్సవ వార్షికోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉంది అన్నారు. వార్షికోత్సవం జరపడం ద్వారా డ్రాప్ అవుట్ తగ్గించవచ్చునని వివరించారు. మండల విద్యాశాఖ అధికారి ఆరు వస్త్రము నాయక్ మాట్లాడుతూ నాడు నేడు వలన పాఠశాలలకు మౌలిక సదుపాయాలు మెరుగు పడతాయని విద్యార్థులు చదువుపాటు ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా పిల్లలు పాఠశాల వైపు ఆకర్షించవచ్చు వివరించారు. కురిచేడు వై ఆర్ జెడ్పి కాంప్లెక్స్ చైర్మన్ పి.హనుమంతరావు మాట్లాడుతూ బాలిక విద్య దివ్యాంగుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని వివరించారు. ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి పి.ప్రవీణ్ సమాజంలో చదువు ద్వారా మూఢనమ్మకాలను తొలగించాలని వివరించారు. ముదితల్ నేర్వగా రాణి విద్య గలదే ముద్దార నేర్పించి నన్ అని బాలిక విద్య ఆవశ్యకతను వివరించారు అనంతరం విద్యార్థులు నృత్యాలతో అలరింప చేశారు సాంస్క ృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈ కార్యక్రమానికి పేరెంట్స్ కమిటీ చైర్మన్ మేకల లక్ష్మీ కుమారి ఉపాధ్యాయులు ఇట్లా వెంకటేశ్వర్లు, కొలికి విజయ మేరీ, షేక్ ఖాదర్ వలీ, తుమ్మల సూర్యనారాయణ, ఎన్ సంధ్యారాణి, జి రామ సుబ్బారావు, కమ్మ ఆదెమ్మ పాల్గొన్నారు. ఈహోఆర్‌డి నరేష్, ఏ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌విఎల్ సుబ్బారావు, కాజా రామ్‌తుల్లా, గోలి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న బస్సు

ఒకరు మృతి, 12 మందికి గాయాలు

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పడమట వీరాయపాలెం గ్రామానికి పోవు రోడ్డుకు కూత వేటు దూరములో నాలుగు చక్రాల తెలుపు కలర్ ఆటోను కావేరి ప్రవేటు బస్సు తగిలి 12 మందికి గాయాలు కాగా ఒకరు వృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో జరిగింది. మంగళవారం తెల్లవారుజాము నుండి దట్టమైన మంచుతో రోడ్లు కప్పబడి ఉన్నది. క్షతగాత్రులు తెలిపిన వివరాలు మాది అల్లూరి సీతారామరాజు జిల్లా రాజమండ్రి జడ్డంగి గ్రామాలకు చెందిన పొగాకు కంకులలో ఉండు విత్తనాలు తీసే వారమని మేము పోలేరమ్మ గుడి వద్ద ఐదు నెలల నుండి నివాసం ఉంటున్నామని ఈ నేపథ్యంలో మేము పనులు నిమిత్తము పోలేరమ్మ గుడి వద్ద నుండి నాలుగు చక్రాలు తెలుపు కలర్ ఆటోలో 15 మందిని ఎక్కి పోతున్న సమయంలో మా వెనుక వైపు వినుకొండ నుండి కావేరి ప్రవేటు బస్సు వస్తూ మా ఆటోను క్రాస్ చేసి ముందుకు పోవుతున్న సమయంలో కావేరి బస్సు మా ఆటోను ఢీకొట్టగా మేము ప్రయాణిస్తున్న ఆటో ఒక్కసారిగా గాలిలోకి ఎగిరి రోడ్డు పక్కన ఉన్న పంట పొలంలో పడింది. 13 మందికి గాయాలు కాగా అందులో ముగ్గురికి బలమైన గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ ద్వారా అందరినీ కురిచేడు ప్రాథమిక వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం నాగేశ్వరరావు అప్పారావు కృష్ణ ముగ్గురును మెరుగైన వైద్యం కోసం వినుకొండ గ్రామ వైద్యశాలకు తరలించారు. నాగేశ్వరరావు చికిత్స పొందుతూ మృతి చెందాడు. కురిచేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జగనన్న మన భరోసా

- గొను వెంగళ్‌రెడ్డి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం పోతవరం పంచాయతీ మోటుపల్లి గ్రామంలో జగనన్న మన భరోసా కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు గోను వెంగళ్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని అన్ని గృహాలకు తిరిగి స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయుకులు. గృహ రథ సరధులు, వలంటీర్లు మునగాల కాశిరెడ్డి, నూతలపాటి సురేష్. యన్న శ్రీనివాసులురెడ్డి, మునగాల రవీంద్రరెడ్డి, యడవల్లి కోటిరెడ్డి, పందిల్ల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

చలి వేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని పుల్లలచెరువు మండల ప్రజలు అన్నారు. మంగ్లవారం పుల్లలచెరువు మండల కేంద్రము తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బం టది చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా తహశీల్దార్ కె దాస్ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చాలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తహశీల్దార్ కార్యాలయనికి వచ్చే ప్రజలు ఎండకు దెబ్బ తగలకుండా, వారి దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. తహశీల్దారు కార్యాలయానికి వచ్చిన ప్రజలకు గ్లూకోజ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ ప్రసాద్, వీఆర్వోలు, వీఆర్‌ఏలు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-పీసిపల్లి : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నటువంటి ఉపాధి కూలీలకు గత సంవత్సరం పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని అందుకోసమై ప్రభుత్వాలు తక్షణమే బడ్జెట్ విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పెదచెర్లపల్లి మండలంలోని మారెళ్ళ పెదఅలవలపాడు వడ్డేపాలెం గ్రామాలలోని ఉపాధి కూలీలతో మమేకమయ్యారు. వీరు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు వారం చివరి రోజు బట్వాడ్ చేయాల్సి ఉందని ఇది చట్టబద్ధంగా అమలు చేయాల్సినటు వంటి హక్కుగా వర్ణించారు. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూలీలకు నెలల తరబడి బిల్లులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వడదెబ్బ తగలకుండా తగు నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధి మెట్లు పి మల్లికార్జున, కే మల్లేశ్వరి, రమణమ్మ సత్తెనపల్లి పద్మకుమారి, పి విజయలక్ష్మి రమణ బందారు రామకృష్ణ, బత్తుల లక్ష్మయ్య, బత్తుల పూర్ణారావు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ మూడవ సెమిస్టర్‌లో 92 శాతం 'శ్రీ సాధన' ఉత్తీర్ణత

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సోమవారం సాయంత్రం తాజాగా ప్రకటించిన డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలలో స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ రీతిన 92 శాతం సగటు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ కె మధుసూదన్ తెలిపారు. బీఎస్సీ, బీ జడ్సీ విభాగంలో బొందలపాటి సుధాలక్ష్మి 703/800, సాధించగా, బీఎస్సీ ఎంపీసీ ఎస్ బొడ్డుజు వెంకటనాగసాయి జాహ్నవి 658/750, సయ్యద్ తస్లిమా నస్రీన్ 658/750, సాధించారని, స్టాటిస్టిక్స్ విభాగంలో తంగిరాల వెంకట నాగమణి 656/750, ఎంపీసీ విభాగంలో గోగు వివ 651/750 కటికి నాగమోక్ష 649స్త750మార్కులు సాధించారని, బీకామ్ కంప్యూటర్ విభాగంలో షేక్ అర్షద్ 563/700, చప్పిడి చిన్నబాబు 559/700, బీకామ్ జనరల్ విభాగంలో చిలకల దుర్గా భవాని 522/650 మార్కులతోను ఆయా విభాగాలలో అగ్రశ్రేణిలో నిలచారని ప్రిన్సిపల్ వివరించారు. గణితంలో ఇద్దరు. స్టాటిస్టిక్స్‌లో ముగ్గురు తెలుగులో ఒక్కరు విద్యార్థులు శతశాతం మార్కులు సాధించగా వివిధ అధ్యయన అంశాలలో 100 పైచిలుకు విద్యార్థులు 92 శాతానికి మించిన మార్కులు సాధించి సత్తా కరాటారని డాక్టర్ మధుసూదన్ తెలిపారు. అత్యుత్తమ ఫలి5తాలు సాధించిన విద్యార్థులను సక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి రాజగోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు విఆర్‌కె ప్రసాద్, ఎంవి కృష్ణారెడ్డి, డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, జీఎల్ రమేష్‌బాబులతో పాటు కళాశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు.

ప్రజా వ్యతిరేక బీజేపీని సాగనంపుదాం

యర్రగొండపాలెంలో సీపీఐ ప్రచార బేరి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజేపిని సాగనంపుతాం, దేశాన్ని కాపాడుదామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న సీపీఐ ప్రచార బేరిలో భాగంగా మంగళవారం యర్రగొండపాలెం మండలంలో నిర్వహించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయ వలసిన సమయం అయిందన్నారు. అదాని, అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచుపెడుతున్నారన్నారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిని నిరంకుశంగా అణచివేస్తున్నారు. నాడు అనేకమంది త్యాగధనులు బ్రిటిష్ వలస పాలనను ఎదిరించి తరిమికొట్టి మనకు స్వతంత్రం తెచ్చారన్నారు. నేడు అదే స్వతంత్రం పెను ప్రమాదంలో పడింది అన్నారు. మోడీ ప్రభుత్వం మనందరి ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకుల్ని, మనం కట్టిన పన్నులతో నిర్మించిన ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని, ఓడరేవుల్ని, ఆఖరికి మనందరికీ అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు ధారాధత్వం చేస్తుందన్నారు.

గ్యాస్ బండ గుదిబండగా మారిందన్నారు. కరెంటు బిల్లులు ముట్టుకుంటేనే షాక్ కొడుతున్నాయన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య మాట్లాడుతూ పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు మన బతుకుల్లో మంటలు రాజేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందాయన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి. గురునాథం, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు నక్కా తిరుపతయ్య, గుంటూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.